ప్రజాసంక్షేమమే ప్రభుత్వం ధ్యేయం


అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి

• ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి

చేజర్ల: ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. విజయీభవ యాత్రలో భాగంగా మండలంలోని యనమదలలో బుధవారం ఆయన పర్యటించారు. తొలుత దివగంత సీఎం వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం, రైతుభరోసా కేంద్రం, విలేజ్ హెల్త్‌క్లినిక్ భవనాలతో పాటు వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలను దృష్టిలో ఉంచుకుని సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. కుల,మత, రాజకీయాలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందజేస్తున్నారని తెలిపారు. గ్రామ సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రజలకు ఇంటి ముంగిటే ప్రభుత్వ సేవలను అందిస్తున్నారన్నారు. గ్రామ సచివాలయాల ప్రాతిపదికన నిధులు మంజూరు చేస్తూ ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడుపుతున్నారన్నారు. విద్యావ్యవస్థలోను విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారన్నారు. నాడు-నేడు ద్వారా పాఠశాలలను అభివృద్ధి చేయడంతో పాటు అమ్మఒడి, జగనన్న విద్యాకానుక, ఆంగ్ల మాధ్యమం, తదితర కార్యక్రమాల అమలు ద్వారా పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి బాటలు వేశారన్నారు. రాష్ట్రాభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని రాబోయే ఎన్నికల్లో ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తూమాటి విజయభాస్కర్‌రెడ్డి, జెడ్పీటీసీ పీర్ల పార్థసారథి, వైస్‌ఎంపీపీ వేలూరు తిరుపతినాయుడు జేసీఎస్ కన్వీనర్ పీ బాలగంగాధర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ అన్నలూరు శ్రీనివాసులునాయుడు, యనమదల సర్పంచ్ నోటి సుందరరామిరెడ్డి వైఎస్సార్‌సీపీ నాయకులు బాలిరెడ్డి సుధాకర్‌రెడ్డి ఎస్ తిరుపతిరెడ్డి, రవికుమార్‌రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, గోనుగుంట రాంబాబు, పాతపాడు వెంకటరెడ్డి, రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

మల్టీ విద్యతో ఉజ్వల భవిష్యత్


ప్రతిభకనబర్చిన విద్యార్థులతో కేఎల్ వర్సిటీ ప్రతినిధులు

ఆత్మకూరు: ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు తమ ఉజ్వల భవిష్యత్‌ను నిర్మించుకునేందుకు అనుభవం ఉన్న కళాశాలల్లో కాలానుగుణంగా మల్టీ విద్యను అభ్యసించాలని, అప్పుడే మెరుగైన ఉద్యోగావకాశాలు లభిస్తాయని విజయవాడకు చెందిన కేఎల్ వర్సిటీ డైరెక్టర్ జే శ్రీనివాసరావు పేర్కొన్నారు. విజయవాడకు చెందిన కేఎల్ డీమ్డ్ వర్సిటీ ఆధ్వర్యంలో ఆత్మకూరులోని కళాశాలల విద్యార్థులకు 'మల్టీ ఎడ్యుకేషన్'పై బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఏఎస్ఆర్ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన ఈ సదస్సులో జే శ్రీనివాసరావు మాట్లాడారు. కేఎల్ వర్సిటీలో పోటీ ప్రపంచానికి తగినట్లుగా మల్టీ విద్యను అందిస్తున్నామని తెలిపారు. అనంతరం కళాశాల విద్యార్థులకు ప్రతిభా పరీక్ష నిర్వహించి జ్ఞాపికలు అందజేశారు. కేఎల్ వర్సిటీ అంతర్జాతీయ అడ్మిషన్ ఇన్‌చార్జి డాక్టర్ షణ్ముకకుమార్, జోనల్ హెడ్ బీ శివరామకృష్ణ, ఏడీహెచ్‌ఆర్ మూర్తి, విశ్రాంత హెచ్‌ఎం నోటి వెంకటేశ్వర్లురెడ్డి, కళాశాలల నిర్వాహకులు శ్రీనివాసులునాయుడు, కే అశోక్‌కుమార్, డీ ప్రసాద్, రాంబాబు, ఆర్‌కే శేఖర్‌బాబు, టి రజిత పాల్గొన్నారు.

క్రీడా పోటీలను విజయవంతం చేయండి


వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

ఉదయగిరి: ఈ నెల 5,6 తేదీల్లో నెల్లూరులో నిర్వహించే ఖజనా ఉద్యోగుల క్రీడా పోటీల్లో ఉద్యోగులు పాల్గొని విజయవంతం చేయాలని ఆ ఉద్యోగుల సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవిరెడ్డి రమణారెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు చరణ్‌కుమార్ పిలుపునిచ్చారు. బుధవారం వారు స్థానిక ఉపఖజానా కార్యాలయ ఉద్యోగులను క్రీడలకు ఆహ్వానించి వాల్‌పోస్టర్లను ఆహ్వానించారు. నిత్యం పనిఒత్తిడితో సతమతమయ్యే ట్రెజరీ ఉద్యోగుల మానసికోల్లాసానికి క్రీడలు దోహదపడతాయన్నారు. సంఘ జిల్లా అధ్యక్షుడు బోలా సుబ్రహ్మణ్యం, ఉపఖజానా అధికారులు చిట్టేటి మమత, దయాకర్, సీనియర్ అకౌంటెంట్లు బొమ్మతట్టు శ్రీహరి, కిరణ్‌కుమార్, క్రీడా కమిటీ సభ్యులు మాలకొండరావు, నరేంద్ర, ఆదిత్య, శ్రీనివాసులు, చంద్ర, తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఉపరాష్ట్రపతికి అభినందనలు


శివ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకుడు కంచి పరమేశ్వరరెడ్డి, తదితరులు ఉన్నారు.

ఆత్మకూరు: మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యానాయుడును హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో ఆత్మకూరుకు చెందిన పలువురు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. కేంద్ర ప్రభుత్వం పద్మవిభూషణ్ అవార్డు ప్రకటించిన నేపథ్యంలో వెంకయ్యానాయుడును శాలువాలతో సత్కరించి పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు. బీజేపీ జిల్లా నాయకుడు సురేంద్రరెడ్డి, కుడుముల సుధాకర్‌రెడ్డి, సాంబ

ఉత్తమ సేవాపురస్కారాల గ్రహీతలకు సన్మానం


ఎంపీడీఓ, టైపిస్టులను సన్మానిస్తున్న ఎంపీపీ

సోమశిల: అనంతసాగరం ఎంపీడీఓ ఏ మధుసూదన్‌రావు, టైపిస్ట్ శశికళాధర్‌శర్మను ఎంపీపీ పెయ్యల సంపూర్ణమ్మ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఎంపీడీఓ, టైపిస్టులు విధి నిర్వహణలో ఉత్తమ సేవలందించి నెల్లూరులో జరిగిన గణతంత్ర వేడుకల్లో కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ సేవా పురస్కారాలు అందుకోవడం అభినందనీయమన్నారు. ఎంఈఓ బాలకృష్ణారెడ్డి, ఏపీఓ దయాసాగర్, నాయకులు ఈశ్వరయ్య, సీనియర్ సహాయకులు రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాల్లో తనిఖీలు


స్టాక్‌ను పరిశీలిస్తున్న వ్యవసాయాధికారులు

సోమశిల: అనంతసాగరం మండలం గోవిందంపల్లి, చిలకలమర్రి, పాతాళపల్లి, పడమటికంభంపాడు గ్రామాల్లోని ఎరువుల దుకాణాలను ఉదయగిరి వ్యవసాయ సహాయ సంచాలకులు పీ చిన్నారెడ్డి బుధవారం తనిఖీ చేశారు. రికార్డులను తనిఖీ చేసి స్టాక్‌ను పరిశీలించారు. ఎరువులను ఎమ్మార్పీకే విక్రయించాలని, ప్రజలకు కనిపించేలా స్టాక్, ధరల పట్టికను ఉంచాలని, రైతులకు జీఎస్టీ బిల్లులు అందజేయాలని సూచించారు. ఆయన వెంట ఏఓ శ్రీధర్‌రెడ్డి ఉన్నారు.

'రంగడి' సన్నిధిలో వేలం పాటలు



నెల్లూరు(బృందావనం) : రంగనాయకులపేటలోని శ్రీదేవి, భూదేవి సమేత తల్పగిరి రంగనాథస్వామి దేవస్థానంలో 2024-25 సంవత్సరంలో తాత్కాలిక లీజు హక్కులకు బహిరంగ వేలంపాటలు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం ఈఓ డబ్బుగుంట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ ఏడాది కొబ్బరికాయలు, పూజా ద్రవ్యాలు, ఫొటోలు, పుస్తకాల విక్రయం, పాదరక్షల స్టాండ్, దేవస్థానం కల్యాణ మండపంలో వివాహాది కార్యాలకు లైటింగ్ డెకరేషన్, హైరర్స్ సప్లై, స్టేజీ పూల డెకరేషన్, భక్తులు సమర్పించే వస్త్రాలను సేకరించుకునే హక్కులకు వేలంపాటలు నిర్వహించగా రూ.10,62,000 ఆదాయం వచ్చిందన్నారు. గతేడాది కంటే ఈ ఏడాది రూ.1,93,000 ఆదాయం పెరిగిందన్నారు. కాగా కొబ్బరి చిప్పలు సేకరించుకునే హక్కును వాయిదా వేసినట్లు వివరించారు. కార్యక్రమంలో ధర్మకర్తల మండలి చైర్మన్ మంచికంటి శ్రీనివాసులు, సభ్యులు అడపా లక్ష్మి, వీరేపల్లి పద్మజ పాల్గొన్నారు. పరిశీలకులుగా దేవస్థానం ఇన్‌స్పెక్టర్ ఎం.సుధీర్ వ్యవహరించారు.

క్లుప్తంగా

పేదలకు దుప్పట్ల పంపిణీ



జలదంకి: స్థానిక నెహ్రూనగర్ గిరిజన కాలనీలో శ్రీసాయి సేవా చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో బీజేపీ యువమోర్చ రాష్ట్రాధ్యక్షుడు వడ్డే శ్రీనాథ్‌రెడ్డి బుధవారం దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు సాయం అందిస్తున్న ట్రస్టు సభ్యులను అభినందించారు. ట్రస్టు అధ్యక్షురాలు పొన్నగంటి మాధవి మాట్లాడుతూ ప్రవాస భారతీయుడు యనమింది శ్రీనివాసులు సాయంతో దుప్పట్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి ముడి కిషోర్‌రెడ్డి, ట్రస్టు సభ్యులు అళహరి పద్మావతి, తొట్టెంపూడి లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

విదార్థులకు అల్పాహారానికి సాయం



ఉదయగిరి: బిజ్జంపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలోని పదో తరగతి విద్యార్థులకు అల్పాహారం అందించేందుకు పలువురు దాతలు ముందుకొచ్చారు. 60 రోజుల పాటు సాయంత్రం వేళ స్టడీఅవర్స్‌కు హాజరయ్యే విద్యార్థులకు అల్పాహారం అందజేసేందుకు పూర్వ విద్యార్థులు కల్లూరు రవిరెడ్డి, దేవసాని జనార్దన్‌రెడ్డి, యూటీఎఫ్ నాయకులు ఫణిరాజ్, సుబ్బారెడ్డి ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి నూరు శాతం ఫలితాలు సాధించి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలన్నారు.

గ్రామాల అభివృద్ధే ధ్యేయం



ఉదయగిరి: గ్రామాల అభివృద్ధే తమ పార్టీ ధ్యేయమని జయభారత్ పార్టీ ఉదయగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి ముప్పాళ్ల శ్రీరామరాజు పేర్కొన్నారు. బుధవారం ఆయన ఉదయగిరిలో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. వారసత్వ రాజకీయాలకు చరమగీతం పాడేందుకు రాబోయే ఎన్నికల్లో ప్రజలు తమ పార్టీకి అవకాశం ఇవ్వాలని కోరారు.

విద్యార్థులకు అభినందన



ఆత్మకూరు: అనంతపూర్ జేఎన్‌టీయూ విడుదల చేసిన ఇంజినీరింగ్ రెండో సంవత్సరం తొలి సెమిస్టర్ ఫలితాల్లో ఆత్మకూరు ఆంధ్రా ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని ఆ కళాశాల ప్రిన్సిపల్ ఏ కిషోర్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఆత్మకూరు ఆంధ్రా ఇంజినీరింగ్ కళాశాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఆయన అభినందించారు. సీఎస్‌సీ గ్రూపులో మెంటా సుప్రియ 88.60, వీ ఆశిష్ బాలాజీ 85.2, ఏఐఎంఎల్ గ్రూపులో తేజస్విని 87 శాతం, ఈసీఈ విభాగంలో జీ నాగేశ్వరి 86.4 శాతం మార్కులు సాధించారని ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో ఆయా విభాగాల అధిపతులు దేవమణి, దయానంద్, సుధాకర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

వైభవంగా గంధ మహోత్సవం

బుచ్చిరెడ్డిపాళెం రూరల్ : మండలంలోని రేబాల గ్రామంలో హజరత్ ఖాదర్‌వలి దర్గా వద్ద గంధ మహోత్సవం బుధవారం వైభవంగా జరిగింది. ముస్లిం మతపెద్దలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 30 సంవత్సరాల నుంచి గంధ మహోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కుల మతాలకు అతీతంగా గంధ మహోత్సవం జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో సయ్యద్ బాషా, మల్లికార్జున, మాహబాషా, ఖలీల్, ఖాదర్‌బాషా, ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

న్యాయవిజ్ఞాన సదస్సు

నెల్లూరు రూరల్ : వీధి బాలల దినోత్సవం సందర్భంగా నగర శివారు కొత్తూరులోని బేతల్ హోమ్‌లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో బుధవారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కె.వాణి మాట్లాడుతూ వీధి బాలలను గుర్తించి వారికి మంచి చదువులు అందించడం ప్రధాన కర్తవ్యమని, అందులో చైల్డ్ వెల్ఫేర్ శాఖ వారు ఎంతో బాగా పనిచేయాలన్నారు. బాలల హక్కుల విషయంలో ఉచిత న్యాయ సాయం అందిస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల సంరక్షణాధికారి సురేష్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ హెల్పర్లకు నియామకపత్రాలు



సోమశిల: అనంతసాగరం మండలం చిలకలమర్రి-1, అనంతసాగరం-1 అంగన్‌వాడీ కేంద్రాల్లోని సహాయకుల పోస్టులకు ఎంపికైన మాధవి, వినీతకు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి నెల్లూరులోని క్యాంపు కార్యాలయంలో బుధవారం నియామకపత్రాలు అందచేశారు. వైఎస్సార్‌సీపీ నాయకులు బట్రెడ్డి జనార్దన్‌రెడ్డి, సీడీపీఓ పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

పాల్ ల్యాబ్ నిర్వహణపై ప్రశంసలు



సోమశిల: అనంతసాగరం మండలం సోమశిల ఉన్నత పాఠశాలలోని పాల్ ల్యాబ్ నిర్వహణలో రాష్ట్రస్థాయిలో ఏడో స్థానం సాధించింది. జిల్లా స్థాయిలో మొదటిస్థానం పొందింది. ఈ సందర్భంగా డీఈఓ గంగా భవాని సోమశిల ఉన్నత పాఠశాల హెచ్‌ఎం శంకరయ్యకు బుధవారం ప్రశంసాపత్రాన్ని అందజేసి అభినందించారు. జన్ భాగీదారి, పాల్ ల్యాబ్ నిర్వహణలో ప్రశంసలు పొందడానికి కృషి చేసిన గణిత ఉపాధ్యాయులు జీ ప్రమీల, జీ పెంచలయ్యను హెచ్‌ఎం ఈ సందర్భంగా అభినందించారు.

వైఎస్సార్‌సీపీ నాయకుడి మృతికి సంతాపం

ఆత్మకూరురూరల్: గండ్లవేడుకు చెందిన వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు మోదేపల్లి రోశయ్యానాయుడు బుధవారం వేకువన గుండెపోటుతో మృతి చెందారు. ఆయన మృతదేహాన్ని పలువురు పార్టీ నాయకులు సందర్శించి నివాళులర్పించారు. మోదేపల్లి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

ఆలయ నిర్మాణానికి రూ.50 వేల విరాళం



కోవూరు : చేజర్ల మండలంలోని పాడేరు గ్రామంలో మాతా పరమేశ్వరి ఆలయ నిర్మాణానికి కోవూరు ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి రూ.50 వేలు విరాళాన్ని బుధవారం అందజేశారు. చేజర్ల వీఆర్వో ప్రసాద్, ఆంజనేయులు, శ్రీనివాసులురెడ్డి, మల్లికార్జున, వంశీ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

వెంకటాచలం : కాకుటూరు వద్ద బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో నెల్లూరుకు చెందిన రాజేష్ గాయపడ్డాడు. పనినిమిత్తం బైక్‌పై గూడూరుకు వెళ్తుండగా కాకుటూరు సమీపంలో ఆటో అడ్డురావడంతో బైక్ అదుపుతప్పి పడింది. ఈ ప్రమాదంలో రాజేష్‌కు గాయాలవ్వగా చికిత్స నిమిత్తం నెల్లూరుకు తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



వైఎస్సార్ ఆసరా సంబరాలు

సీతారామపురంలో వైఎస్సార్ ఆసరా సంబరాలను బుధవారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. ఉదయగిరి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పొదుపు మహిళలతో కలిసి సీఎం వైఎస్ జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం వైఎస్సార్ ఆసరా నమూనా చెక్కును అందజేశారు. ఎంపీపీ చింతంరెడ్డి పద్మావతి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చింతంరెడ్డి సుబ్బారెడ్డి, నాయకులు అల్లూరురాజు, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

-సీతారామపురం(ఉదయగిరి)



డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలి


డ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్న ఎంవీఐ రాములు

ఆత్మకూరు: వాహనాలు నడిపే సమయంలో డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలని ఆత్మకూరు మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ ఎంవీ రాములు సూచించారు. రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా ప్రైవేట్ పాఠశాలల, కళాశాలలకు చెందిన బస్సుల డ్రైవర్లకు బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని శ్రీనివాస పాఠశాలలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంవీఐ రాములు మాట్లాడారు. పాఠశాలలు, కళాశాలలకు విద్యార్థులను తరలించే, తిరిగి ఇళ్లకు చేర్చే క్రమంలో రోడ్డు భద్రతా నిబంధనలు పాటిస్తూ సురక్షితంగా వాహనాలను నడపాలని సూచించారు. తల్లిదండ్రుల ఆలోచనలు అన్ని తమ పిల్లల మీదనే ఉంటాయని, విద్యార్థులను తరలించే క్రమంలో ఎలాంటి ప్రమాదాలు చోటు చేసుకున్నా వారు తల్లడిల్లిపోతారన్నారు. సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనాలు నడపరాదని హెచ్చరించారు. అనంతరం ఎంవీఐ రాములును డ్రైవర్లు, పాఠశాలల నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జీ సురేష్‌బాబు, కోటేశ్వరరెడ్డి, ఏ వెంకటేశ్వరరెడ్డి, వై శ్రీనివాసులురెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నూరుశాతం ఉత్తీర్ణత సాధించాలి


విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షిస్తున్న ఎంఈఓ బాలకృష్ణారెడ్డి

సోమశిల: పదో తరగతిలో నూరుశాతం ఉత్తీర్ణత సాధించేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలని ఎంఈఓ-1 బాలకృష్ణారెడ్డి అన్నారు. అనంతసాగరం మండలం కచిరిదేవరాయపల్లి ప్రాథమికోన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, కొత్తపల్లిలోని ఉన్నత పాఠశాలలను ఎంఈఓ బాలకృష్ణారెడ్డి బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కొత్తపల్లి ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థిపై ఉపాధ్యాయులు ప్రత్యేక పర్యవేక్షణ ఉంచి నూరు శాతం ఉత్తీర్ణతకు కృషి చేయాలన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. అనంతరం మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించారు.

బాల్య వివాహాలను అరికట్టాలి

నెల్లూరు (టౌన్) : బాల్య వివాహాలను పూర్తిస్థాయిలో అరికట్టాలని పలువురు అధికారులు, నాయకులు అన్నారు. నగరంలోని వెంగళరావునగర్ మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్‌లో ప్రజాసత్తా వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు పులగర శోభన్‌బాబు అధ్యక్షతన బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఇందులో పాల్గొన్న అధికారులు, నాయకులు మాట్లాడుతూ బాలికలు ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత ఉద్యోగాలు, ఉపాధి అవకాశాల్లో స్థిరపడి అభివృద్ధి చెందాలని తెలిపారు. బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, తద్వారా మానసికంగా, శారీరకంగా, ఆరోగ్య పరంగా ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరిగితే పోలీసులు లేదా అధికారులకు తెలియజేయాలని సూచించారు. బాలికల చదువు ఆవశ్యకత, బాల్య వివాహాలు జరిగితే నష్టాల పట్ల అవగాహనకు పలు పాటలు పాడి, ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం డాక్టర్ పి.రీనాకుమారి, జి.మాధవరావు, జిల్లా బాలల సంరక్షణాధికారి సుజాత, 32వ డివిజన్ కార్పొరేటర్ తాళ్లూరు అవినాష్, డివిజన్ ఇన్‌చార్జిలు బెజవాడ మేఘనాథ్ సింగ్, అలగర ప్రభాకర్, క్రిస్టియన్ సెల్ కార్యదర్శి డి.రాజేష్, ప్రజాసత్తా రాష్ట్ర కార్యదర్శి దువ్వూరు ప్రసాద్ మాట్లాడారు. 35, 41 డివిజన్ కార్పొరేటర్లు వై.శరత్‌చంద్ర, బొబ్బియాదవ్, ప్రజాసత్తా ఎస్సీ సెల్ కార్యదర్శి దయాకర్ తదితరులు పాల్గొన్నారు.